నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
శనివారం
14-9-2024
పేజీలు 4
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



ముంపు ప్రాంతాల్లో మోటార్ సైకిల్‌పై మంత్రి నారాయణ

విశాఖపట్నం, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్

విజయవాడ వరద ముంపు ప్రాంతాలలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ మోటార్ వాహనం పై జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్‌తో కలిసి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రితో కలిసి 64వ వార్డులోని కండ్రిక, రాజీవ్‌నగర్ తదితర ప్రాంతాలలో, మిగతా 2లో

ప్రైవేటీకరణ కోసం..
విశాఖ ఉక్కుపై కుట్రలేనో..!

విశాఖపట్నం, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్

విశాఖ ఉక్కు రోజు రోజుకీ దయనీయమైన పరిస్థితుల్లోకి దిగజారుతోంది. రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం వచ్చినప్పటికీ.. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంలో మార్పు లేదనేది తెలుస్తుంది. మరింత జోరుగా ప్రైవేటీకరణ అంశాన్ని తెరపైకి తెచ్చినట్లు కనిపిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వామ్య అయినా బీజేపీ.... కేంద్రంలో అధికారంలో ఉన్నప్పటికీ... స్టీల్ ప్లాంట్ విషయంలో ఆ పార్టీ ముందస్తుగా అనుకొన్న దానిలో మార్పు లేదని అనిపిస్తుంది. ఈ పరిణామాలు నేపథ్యంలో.. ఇక్కడ ఏ క్షణం ఏ వార్త వినాల్సి వస్తుందోనన్న భయం వెంటాడుతోంది. విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం చేయడానికి కేంద్రం గతవారం రోజులుగా రహస్య మంతనాలు జరుపుతూనే ఉంది.. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంలో ఎటువంటి చలనం లేదు. ఎన్నికల ముందు విశాఖ ఉక్కును రక్షిస్తాం అంటూ ఊక వంపుడు ఉపన్యాసాలు చేసి అత్యధిక టీతో గెలిచిన నాయకులు ఏమయి పోయారో తెలియడం లేదు. ఇప్పటికే కృష్ణా, గోదావరి పేర్లతో వున్న రెండు బ్లాస్ట్ ఫర్నేసులు మూత పడ్డాయి. అన్నపూర్ణ బ్లాస్ట్ ఫర్నిస్ మాత్రం అంతంత మాత్రంగా పరుస్తోంది. రెండు నెలల క్రితం విశాఖ ఉక్కును సందర్భలచిన . స్రీ ఒక కంసుని ఆయ కేంద్ర తక్కు శాఖా హస్తం ఇచ్చి వెళ్లిపోయారు. మూడు బ్లాస్ట్ ఫర్నీస్ లతో పూర్తి సామర్థ్యంతో ప్లాంట్ నడిపే చర్యలు తీసుకుంటున్నామున్నారు. విశాఖ ఉక్కును ప్రయివేటీకరణ చేయబోమని చెప్పారు. కానీ గత వారం రోజుబుగా జరుగుతున్న పరిణామలను చూస్తుంటే ఉక్కు తెలుగు ప్రజల చేతు ల్లోంచి జారిపో తున్నట్టే అర్థమవుతోంది. ఎడతెరిపి లేకుండా ఢిల్లీలో రహస్య చర్చలు జరిగిపోతున్నాయి. 2500 మంది ఉద్యోగులకు వున్న ఫలంగా వీఆర్ ఎస్ ఇచ్చి పంపేయాలని, 3000 మంది కాంట్రాక్టు కార్మికుల్ని పీకేయా లని, మరో 500 మంది ఉద్యోగుల్ని డెప్యూటేషన్‌పై ఛత్తీస్ ఘడ్ వంపాలని నిర్ణయం తీసేసు కునారని బలమైన వార్తలు వస్తున్నాయి. ఇప్పటికీ ఉద్యోగాలు దక్కని నిర్వాసితుల పరిస్థితి అయో మయంగా వుంది. ఈ కాంట్రాక్టు లేబరుగా ఉద్యోగాలు పొందిన కొద్ది మందికి కూడా ఇప్పుడు ఉపాధి పోయింది. ఇటువంటి వాతావరణంలో ఉక్కు భవితవ్యం ఏమిటి? అన్నది ప్రశ్నార్థకం అందరిలో మిగిలి పోయింది. కేంద్రం వేస్తున్న పాచికల్ని చూస్తుంటే ప్రైవేటీకరణకు మార్గం సుగమం చేసేదిగా ఉందని ఎవరైనా ఇట్టే చెప్పేయగలరు. కానీ మన నాయకులు, ముఖ్యంగా విశాఖలో ఎన్నికైన నాయకులు ఇప్పటికీ నోరు విప్పడం లేదు. విశాఖ ఉక్కు సజావుగా

కృష్ణా, గోదావరి బ్లాస్ట్ ఫర్నేసులు ఆగిపోయాయి - అన్నపూర్ణతోనే నడుపుతున్నారు

నడవాలంటే అందుకు మూడేళ్లు మారటోరియం ఇస్తే చాలు. ప్రతినెలా వడ్డీ రూపేనా 160 కోట్ల రూపాయలు ఉక్కు బ్యాంకులకు చెల్లిస్తోంది. ఇది గాక ప్రతి మూడు నెలలకూ 450 కోట్ల రూపా యల అసలు చెల్లిస్తోంది. తొలుత కేంద్రం ఈ భారం నుంచి తాత్కాలి కంగా ఉక్కును తప్పించాలి. లేదా ఉక్కు నిర్వహణ బాధ్యతను సైలు అప్పగించాలి. ఎందుకంటే సైల్ దగ్గర కావలసినన్ని ఘనులు సొంతంగా వున్నాయి. అందువల్ల ముడి సరుకుకు కొదవ లేదు. ఈ రెండూ కాకుండా విశాఖ ఉక్కుకు కేంద్రం 11 వేల కోట్ల గ్రాంటును ఇవ్వాలి. ముడి సరుకుకు ఇబ్బంది లేకపోతే ప్లాంటును సునాయాసంగా నడపొచ్చు. ప్రస్తుతం కావలసింది ఇదే.. ఈ ప్రత్యామ్నాయాలను విడిచి పెట్టి ప్రైవేటీకరణ వైపే కేంద్రం ఆలోచిస్తోంది. విశాఖ ఉక్కు విషయంలో కేంద్రం మిగతా 2లో

సీఎం సహాయనిధికి
విశాఖపట్నం పోర్ట్ రూ.1.00 కోటి విరాళం
జిల్లా కలెక్టర్ కు చెక్ అందజేసిన పోర్ట్ కార్యదర్శి టి.వేణుగోపాల్



విశాఖపట్నం, సెప్టెంబర్ 13 :

విజయవాడలో వరద ప్రభావిత ప్రాంత ప్రజల సహాయార్థం విశాఖపట్నం పోర్టు అథారిటీ రూ.1.00 కోటి (ఒక కోటి రూపాయలు) విరాళం ఇచ్చింది. పోర్ట్ కార్యదర్శి టి.వేణు గోపాల్, వివిధ విభాగాధిపతులు కలెక్టరేట్‌లో మిగతా 2లో

స్వచ్ఛత హీ-2024 కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 02 వరకు ప్రత్యేక ప్రణాళికతో కార్యక్రమాలు -అక్టోబర్ 02న గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛ భారత్ దివాస్ పేరుతో వేడుకలు -స్టీరింగ్ కమిటీ సమావేశంలో దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్టణం, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్

స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన స్వచ్ఛత హీ– 2024 కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతంగా చేపట్టాలని వివిధ విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. సంబంధిత షెడ్యూల్ కు అనుగుణంగా జిల్లాలో 13వ తేదీలోగా కార్యాచరణ రూపొందించి అందరూ సంసిద్ధంగా ఉండాలని సూచించారు. 17వ తేదీ నుంచి జిల్లా స్థాయి కార్యక్రమాలు మొదలవుతాయని, అధికారులందరూ సన్నద్ధం గా ఉండాలని, క్రతువును విజయవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో వివిధ విభాగాల అధికారులతో కూడిన జిల్లా స్టీరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ వివరాలను వెల్లడించారు. కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏఏ ఈ సందర్భంగా మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం జిల్లాలో ఈ నెల 17 నుంచి అక్టోబర్ 02వ తేదీ నుంచి వివిధ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. స్వచ్ఛతాకి భాగిదారీ, సంపూర్ణ స్వచ్ఛత, సఫాయి మిత్ర సురక్ష షివిరిస్ అనే మూడు ప్రధాన పిల్లర్ల ఆధారంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. భాగిదారీలో భాగంగా ప్రజలను భాగస్వామ్యం చేయాలని, మిగతా 2లో

ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన
రైతులకు రుణాలు రీషెడ్యూల్ చేయాలి
ఏబ్యాంకర్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం,సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్

జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు రుణాలను రీషెడ్యూల్ చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ వివిధ బ్యాంకుల అధికారులను ఆదేశించారు. తక్కువ మిగతా 2లో

సమస్యల పరిష్కారంలో
నిర్లక్ష్యంగా ఉంటే ఉపేక్షించను
జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

పాడేరు, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్

మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక వెబ్సైటును పరిశీలించి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం ఐటిడిఏ కార్యాలయంలో ఐటిడిఏ పి.ఓ వి.అభిషేక్‌తో కలిసి మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించి అర్జీదారుల నుండి 89 వినతి పత్రాలను స్వీకరించారు. ప్రతీ రోజు అధికారులు ఉదయం సాయంత్రం పి.జి.ఆర్.ఎస్. వెబ్సైట్ను సందర్శించి ఫిర్యాదులను పరిశీలించాలని ఆదేశించారు. డుంబ్రిగుడ మండలం పోతంగి సర్పంచ్ వంతల వెంకటరావు చావరాయి గెడ్డపైన, కోసంగి గెడ్డపై చెంపపట్టి వద్ద వంతెనల నిర్మాణాలు చేపట్టాలని వినతి పత్రం సమర్పించారు. పాడేరు మండలం లగిశపల్లి గ్రామస్తులు అడపా కాంతమ్మ, మసాడ బాలమ్మి, ఎం.నాగరాజు తదితరులు కాఫీ బోర్డు నుండి సిమెంటు కల్లాలు మంజూరు చేయడానికి పొజీషన్ సర్టిఫికేట్లు జారీ చేయాలని కోరారు. జి.మాడుగుల మండలం పెదలువ్వాసింగ్ సెగ్మెంటు ఎం.పి.టి.సి గబ్బడి సన్యాతి దొర బొండ పల్లి గ్రామం బిటి రోడ్డు నుండి అలగల గ్రామం వరకు బిటి రోడ్డు నిర్మించాలని వినతిపత్రం సమర్పించారు. జి.మాడుగుల మండలం పాలమామిడి సర్పంచ్ సురభంగి రామకృష్ణ, వల్లంగుల గ్రామానికి రహదారి కల్వర్టు నిర్మించాలని వినతిపత్రంలో కోరారు. హుకుంపేట బూర్జ సెగ్మెంటు ఎంపిటిసి బూర్జ గ్రామం నుండి జాకర వలస మీదగా సొంటరిపాడు వరకు మిగతా 2లో

జీవీఎంసీలో పలు అభివృద్ధి పనులకు స్థాయి సంఘం ఆమోదం
నగర మేయర్, స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి

విశాఖపట్నం, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్

నగరంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందని స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని స్థాయి సంఘం సమావేశ మందిరంలో నూతనంగా ఎన్నికైన స్థాయి సంఘం సభ్యులు విల్లూరి భాస్కరరావు, గొలగాని వీరరావు, పిసిని వరాహ లక్ష్మీనరసింహం, గల్లా పోలిపల్లి, బొమ్మిడి రమణ, బల్ల శ్రీనివాసరావు, శరగడం రాజశేఖర్, నొల్లి నూక రత్న, లక్ష్మీబాయి పులి, పిళ్ళా మంగమ్మ లతో స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థాయి సంఘం చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం సమావేశంలో 280 అంశాలుతో కూడిన అజెండాను పొందుపరచగా, అందులో 152 అంశాలు పై చర్చ జరిగిందని, విజయవాడ వరద సహాయక కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొనగా వారు అందుబాటులో లేనందున చర్చ జరగగా 50 అంశాలును వాయిదా వేయడమైనదని, 102 అంశాలను సభ్యులు చర్చించి ఆమోదించారని, మిగిలిన 128 అంశాలు సమయాభావం వలన సెప్టెంబర్ 17వ తేదీ మంగళవారం నాటికి వాయిదా వేసి స్థాయి

సంఘ సమావేశాన్ని మరలా నిర్వహించబడునని చైర్ పర్సన్ తెలిపారు.

ఈ సమావేశంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి, జోనల్ కమిషనర్లు కె.కనకమహాలక్ష్మి, హేమావతి, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవ రెడ్డి, కార్యనిర్వాక ఇంజినీర్లు దిలీప్, రత్నాకర్, రెడ్డి చిరంజీవి, సహాయక వైద్యాధికారులు డాక్టర్ సునీల్ కుమార్, అప్పలనాయుడు, కృష్ణంరాజు, ప్రసాదరావు, బయాలజిస్ట్ సాంబమూర్తి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పి.పద్మజ, ఉప కార్యనిర్వహక ఇంజినీర్లు వంశీ క్రిష్ణ, భరణి కుమార్, శ్రీనివాస్, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నేతలు, కాంట్రాక్టర్ల కబంధహస్తాల్లో
విశాఖ టూరిజం ప్రాజెక్టులు

ఒకప్పుడు లాభాల్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి నష్టాల్లోకి తెచ్చిన అవినీతి తిమింగళాలు - ప్రాజెక్టులపై సమీక్ష జరిపి లీజులు అన్నింటిని రద్దు చెయ్యాలి-కబ్జాల నుంచి పర్యాటకశాఖ ఆస్తులను పరిరక్షించాలి -నిబంధనలకు విరుద్ధంగా నిధులు 400 శాతం రెట్టింపు అంచనాలతో కాంట్రాక్టులు -డిప్యూటేషన్ పై వచ్చి శాఖను నష్టాల బాట పట్టించిన ఆర్డీ పానీగ్రహీ శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలి : జనసేన నేత పీతల మూర్తి యాదవ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే కామధేను లాంటి విశాఖపట్నం పర్యాటక ప్రాజెక్టులను వైసీపీ నిలువు దోపిడీ చేసేసింది.ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ అంటే గుర్తుకు వచ్చే విశాఖ ప్రాజెక్టులు వైసీపీ పాలనా కాలం నుంచి అవినీతిపరుల చేతుల్లో చిక్కి వెలవెలలాడుతున్నాయి. ఏటా 30 కోట్ల రూపాయల ఆదాయాన్నిచ్చే ఋషికొండను పూర్తిగా ధ్వంసం చేసిన వైసీపీ పాలక పెద్దలు మిగిలిన ఆస్తులన్నింటిని పార్టీ నేతలు వైసిపి కాంట్రాక్టర్ల చేతుల్లో పెట్టి సర్వం దోచేశారు. కోట్ల రూపాయల విలువ చేసే పలు పర్యాటక మిగతా 2లో

పరిశ్రమల సహకారంతో
ఉచితంగా దోమతెరలు పంపిణీకి చర్యలు
జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్

ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా జిల్లాలో ఉచితంగా దోమతెరలు పంపిణీకి చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద మెస్సర్స్ టయోస్సు రేర్ ఎర్త్స్, అచ్యుతాపురం 10,000 దోమతెరలను ప్రభుత్వ యంత్రాంగానికి అందజేశారు. అదేవిధంగా అరబిందో లేబరేటరీస్, JNPC ఫార్మాసిటీ, పరవాడ 2500 దోమతెరలను అందజేశారు. గత వారంలో 10 వేల దోమ తెరలను బీసీ/ఎస్సీ/ఎస్టి/ హాస్టల్స్‌లో విద్యనభ్యసించే విద్యార్థులకు మరియు గిరిజన మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మరో 30 వేల దోమతెరల పంపిణీకై వివిధ పరిశ్రమల యాజమాన్యాలను కోరడం జరిగిందన్నారు. అందులో భాగంగా నేటి మధ్యాహ్నం 12,500 దోమ తెరలను పై రెండు కంపెనీల హెచ్ ఆర్ మేనేజర్లు మిగతా 2లో

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి
ప్రత్యేకంగా 'పోలీసు వెల్ఫేర్ డే'
విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విజయనగరం క్రైమ్, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్

విజయనగరం జిల్లా పోలీసుశాఖలో వివిధ హెరీదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ సెప్టెంబరు 13న జిల్లా పోలీసు కార్యాలయంలో "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, మాట్లాడుతూ – పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించుటలో భాగంగా పోలీసు సిబ్బంది ఒక్కొక్కరిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలోని తన చాంబరులోకి పిలిచి, వారి వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. పోలీసు సిబ్బంది విజ్ఞాపనలు పరిశీలించిన జిల్లా ఎస్పీ, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. పోలీసు సిబ్బంది తెలిపిన వ్యక్తిగత, శాఖా పరమైన సమస్యలను జిల్లా ఎస్పీ స్వయంగా పుస్తకంలో నోట్ చేసుకొని, వాటి పూర్వాపరాలు పరిశీలించి, పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు చేపడతానని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

వైసిపి నేతలు, కాంట్రాక్టర్ల కబంధహస్తాల్లో ..

(మొదటి పేజీ తరువాయి)

ఆస్తులు కబ్జాలకు గురైనా వైసీపీ పాలనా కాలం నాటి నుంచి పట్టించుకున్న నాధుడే లేకుండా పోయారు. వందల కోట్ల విశాఖ పర్యాటక ఆస్తులు కబ్జాలు అక్రమ లీజులపై సమగ్రవిచారణ జరిపి వీటిని వైసిపి కబంధహస్తాల నుంచి విడిపించాల్సిందిగా కోరుతున్నాను.

వ్యభిచార కేంద్రంగా బేవాచ్

ఎంతో మంచి సంకల్పంతో పర్యాటకులకు ఆహ్లాదాన్ని ఇచ్చేందుకు సముద్రం ఒడ్డున ఏర్పాటు చేసిన బేవాచ్ వైసీపీ నేతల కబంధహస్తాల్లో చిక్కుకొని వ్యభిచార కేంద్రంగా మారిపోయింది. విశాఖ భీమిలి బీచ్ రోడ్ లో తొట్లకొండ ఎదురుగా ఉన్న బేవాచ్ లో అక్రమంగా గదులను నిర్మించి నిబంధనలకు విరుద్ధంగా గంటల కింత చొప్పున అద్దెలకు ఇస్తున్నారు. నిర్వాహకుల స్వార్థం కారణంగా చుట్టుపక్కల కళాశాల విద్యార్థులు జీవితాలనే కోల్పోతున్నారు. రెండు ఎకరాల భూమి లీజ్ కు తీసుకొని అంతకు రెట్టింపు భూమిని వినియోగిస్తూ అక్రమంగా బార్ లైసెన్స్ పొంది కోట్లల్లో లబ్ధి పొందినా పర్యాటక శాఖ అధికారులు కనీస చర్యలకు కూడా తీసుకోకపోవడం గమనార్హం. పర్యాటక శాఖకు చెందిన బే వాచ్‌లో వ్యవభిచారం, గంజాయి వినియోగం వంటి అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నా పోలీసు రైడ్‌లు వుండవన్న భావనతో లీజు దారులు రెచ్చిపోతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బేవాచ్ లో సబ్ లీజుల వ్యవహారం కూడా నడుస్తోంది. వెంటనే బేవాచ్ లీజును రద్దుచేసి పర్యాటక శాఖ ద్వారా దీనిని నిర్వహింపజేసే ఏర్పాట్లు చేయాల్సిందిగా కోటమి ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

బ్లూ ఫ్లాగ్ బీచ్ పేరిట కోట్లలో దోపిడీ

విశాఖకే తలమానికమైన ఋషికొండ బీచ్‌నుబ్లూ ఫ్లాగ్ పేరిట పర్యాటక శాఖ అధికారులు పూర్తిగా దోచేశారు.పర్యాటకుల మీద రుసుముల భారం వేస్తూ ప్రతినెల లక్షల్లో దోచేసి వాటాలు పంచుకుంటున్నా ఇప్పటికే చర్యలు తీసుకొకపోవటం గమనార్హం. విశాఖ బీచ్లలో ఋషికొండకు ఒక్కదానికే ప్రవేశ రుసుము వసూలు చేస్తున్నారు.అందుకు బ్లూ ఫ్లాగ్ సర్టిఫికెట్లు సాకుగా చూపుతున్నారు. అయితే బ్లూ ఫ్లాగ్ నిబంధనల ప్రకారం పర్యాటకులకు కల్పించాల్సిన వసతులు ఏమాత్రం కల్పించడం లేదు. ఆంధ్ర కాంట్రాక్టర్ 5.75 లక్షలు నిర్వహించగా ఆయనను కాదని కేవలం లంచాల కోసం పది లక్షల ఎనభై వేల రూపాయలకు ఒరిస్సా కాంట్రాక్టర్కు దీనిని కట్టబెట్టారు. పర్యాటక శాఖలో నిబంధనలకు విరుద్ధంగా ప్రవేశించిన అధికారి పాణిగ్రహి శ్రీనివాస్ దీనిని తన అక్రమ సందపాదనకు అడ్డగా మార్చుకొన్నారు. దీంతో పాటు పలు పర్యాటక ప్రాజెక్టులను భ్రష్టు పట్టించిన ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకొని మాతృ శాఖకు సరెండర్ చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం.

ఋషికొండ బీచ్‌ను పర్యాటక శాఖే నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం..

పర్యాటక శాఖలో పదుల సంఖ్యలో కాంట్రాక్టు ఉద్యోగులు ఖాళీగా ఉన్నప్పటికీ వారిని కూర్చోబెట్టి జీతాలు ఇస్తూ ప్రైవేట్ కాంట్రాక్టర్కు ప్రతి నెల లక్షల్లో చెల్లించటం వైసిపి పాలనా కాలంలోనే ప్రారంభమైంది. దానిని మార్చాల్సిన అవసరం ఉంది.

మార్లిన్ కే బకాయిల కోటికి పైగా ..

ఎర్రమట్టి దెబ్బలు ఎదురుగా పర్యాటక శాఖ నిర్మించి ప్రైవేట్‌కి ఇచ్చిన మార్లన్ కే రెస్టారెంట్ లీజ్ దారులు పర్యాటక శాఖకు చెల్లించాల్సిన బకాయిలు కోటి 23 లక్షల పైగా ఉన్నాయి. వీటిని వసూలు చేసే బాధ్యతను సంబంధిత పర్యాటకశాఖ అధికారులు వైసీపీ పాలనా కాలంలో మర్చిపోయారు. నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ అక్రమ కార్యకలాపాలు జోరుగా సాగుతున్నాయి. సిఆర్ జెడ్ నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ కట్టడాల నిర్మించడంతోపాటు సంఘవిద్రోహశక్తులకు గంజాయి తాగే వారికి, కార్‌లలో వ్యభిచారానికి పాల్పడే వారికి మార్లిన్ కే ప్రాంగణాన్ని నిర్వాహకులు అడ్డాగా మార్చి సొమ్ము చేసుకుంటున్నారు.

పేరుకు సినోరా బీచ్ రిసార్ట్స్ .. అక్కడ నడిచేది విద్యాసంస్థ ..

పర్యాటక శాఖ ప్రాజెక్టుగా పలు రాయితీలతో ప్రారంభమైన సినోరా బీచ్ రిసార్ట్స్‌లో ప్రస్తుతం సన్ ఇంటర్నేషనల్ స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తోంది. పర్యాటకశాఖ రాయితీలతో ఇచ్చిన ప్రాంగణంలో పర్యాటక కార్యకలాపాలే జరగాలి. అందుకు విరుద్ధంగా సన్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం వాణిజ్యపరంగా విద్యాసంస్థలు నడుపుతున్న అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో దీనిపై సమీక్ష జరిపిన రద్దు చేయాల్సిందిగా కోరుతున్నాము.

యువజన విభాగానికి కేటాయింపుల పేరుతో శాంతి ఆశ్రమం పక్క భూములు కబ్జా

విశాఖ జాలరి పేటను అనుకొని ఉన్న టౌన్ సర్వే నెం 51/3 లొ గల పర్యాటక శాఖకు చెందిన భూములు కబ్జాకి గురైనా స్పందించే అధికారులు కనిపించడం లేదు. శాంతి ఆశ్రమానికి అనుకొని ఉన్న ఈ భూముల్లో గతంలో పర్యాటకశాఖ బస్సులను పార్కింగ్ చేసేవారు. ట్రెక్కింగ్, పారా గ్లైడింగ్ వంటి సాహసోపేతమైన క్రీడలకు సంబంధించిన కార్యాలయాన్ని నెలకొల్పి కొంతకాలం కార్యకలాపాలు నిర్వహించారు. విచిత్రంగా ఈ భూములన్నీ ఇప్పుడు కబ్జాకు గురైపోయాయి.లంచాల అలవాటు పడిన పర్యాటకశాఖ అధికారులు సంబంధిత రెవిన్యూ శాఖ అధికారులు ఈ భూముల జోలికి వెళ్లకుండా వీటికి పర్యాటక శాఖకు ఈ భూములతో అసలు సంబంధమే లేదన్నట్టు కాలక్షేపం చేస్తున్నారు.

13.50 కోట్లతో యాత్రి నివాస్ మరమ్మత్తులా?

అప్పుఘర్ ఎదురుగా ఉన్న యాత్రి నివాస్ మరమ్మత్తులకు వైసీపీ ప్రభుత్వం ఎనిమిది కోట్ల రూపాయలతో కాంట్రాక్టులు ఖరారు చేసింది. విచిత్రంగా కాంట్రాక్టర్ మరమ్మతులకు మరో 5.50 కోట్ల రూపాయల ఖర్చవుతాయి అంటూ బిల్లు పెట్టారు. నిజానికి యాత్రినివాస్ భవనాన్ని పూర్తిగా నేలమట్టం చేసి కొత్తది కట్టిన అంత ఖర్చు కాదు. వైసీపీ ప్రభుత్వంలో నిర్లజ్జగా దారుణంగా జరిగిన అవినీతి కారణంగా యాత్రి నివాస్ భవనాల్లో మరమ్మత్తులకు ఎస్ఎఫ్‌టీకి రూ.20 వేలకు పైగా ఖర్చు అవుతుంది. ఇంత దారుణమైన కాంట్రాక్ట్‌ను మంజూరు చేసిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. దీనిని రద్దుచేసి విచారణ జరపాలి.

కోట్ల రూపాయల ఫర్నిచర్‌కు కాళ్లు..

పాత రుషికొండ కాటేజీలు, యాత్రి నివాసంలోని గదుల్లో కోట్ల రూపాయల విలువచేసే మంచాలు, సోఫాలు, ఏసీలు డైనింగ్ టేబుల్ వంటి విలువైన ఫర్నిచర్ అంతా మాయమైపోయింది ఋషికొండ కాటేజీలను కూల్చేసినప్పుడు ఫర్నిచర్ ను లెక్క కట్టి మరో కాటేజీకి తరలించాలి. అందుకు విరుద్ధంగా అధికారులు దానిని పంచుకొని అమ్మేసుకున్నారు. తాజాగా యాత్ర నివాస్ లో కూడా అదే వ్యవహారం జరిగింది. వీటన్నింటిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

బోటింగ్ ప్రైవేట్‌కి ఇచ్చేసి కోట్లు గడిస్తున్నారు ..

విశాఖ బీచ్‌లో బోటింగ్ చేయడానికి అనుకూలంగా ఉన్న ఋషికొండలో బోటింగ్ ను పర్యాటకశాఖ అధికారులు తమ స్వార్థం కోసం, లంచాల కోసం ప్రైవేటుపరం చేసేశారు. పర్యాటక శాఖ వద్ద సుశిక్షితులైన సిబ్బంది ఉన్నప్పటికీ బోటింగ్ ను ప్రైవేటుపరం చేయటం వెనుక పెద్ద స్కామ్ జరిగింది. కూటమి ప్రభుత్వం దీనిపై విచారణ జరిపి బోటింగును పర్యాటక శాఖ పరిధిలోకి తీసుకురావాల్సిందిగా కోరుతున్నాం.

లైసెన్సులు పర్యాటకశాఖ ... లాభాలు లీజు దారులకు అప్పగించేసి..

రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఆదాయానికి కోట్లలో గండి కొడుతూ బేవాచ్, ఋషికొండ షోర్ ఫ్రంట్‌లలో బార్ల లైసెన్సులను పర్యాటకశాఖ ద్వారా తీయించారు. తెలివిగా వాటిని ఆ తర్వాత లీజు దారులకు అప్పగించేసి వారికి కోట్లలో లబ్ధి చేకూర్చారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వ సంస్థకు బార్ లైసెన్స్ ఫీజు 6లక్షల రూపాయలైతే విశాఖలో ప్రైవేట్ సంస్థకు 70 లక్షల రూపాయలు. పర్యాటకశాఖ అధికారులు అవనీతి వైసిపి నేతల సిఫార్సులు కారణంగా పర్యాటక శాఖ లైసెన్సులతో ప్రైవేట్ వ్యక్తులు బార్లు నడుపుతూ కోట్లల్లో లబ్ధి పొందుతున్నారు. వెంటనే ఈ లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. వైపీపీ పాలనా కాలంలో విశాఖతో పాటు ఉత్తరాంధ్రా జిల్లాల్లో పర్యాటక ప్రజెక్టుల విషయంలో తీసుకొన్న కీలక నిర్ణయాలు, లీజ్ లు, కాంట్రాక్టులు వంటి వాటిన్నింటిపైనా సమీక్ష జరిపి పర్యాటక శాఖను గతంలో మాదిరిగా లాభాల బాట పట్టించాల్సిన అవసరం వుంది. ఈ దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

భవిత సెంటర్లను బలోపేతం చేయాలి..!!

ప్రత్యేక అవసరాలు గల చిన్నారుల విద్యాభివృద్ధికొరకు ప్రభుత్వానికి విన్నవించిన తల్లిదండ్రులు - విద్యాశాఖ మంత్రి లోకేష్ కూ, ఎంపీ భరత్ కు, ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, కలెక్టర్‌లకూ వినతిపత్రాలు - తాజాగా పాలకొండ సబ్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డికి వినతి పత్రం..!!

పలాస, సెప్టెంబర్ 13,మేజర్ న్యూస్:

ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యాభివృద్ధి కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన భవిత సెంటర్లలో శిక్షణ నిపుణులను నియమించి వాటిని బలోపేతం చేయాలని ఆటిజం పిల్లల తల్లిదండ్రులు అధికారులను కలిసి ప్రత్యేక వినతి పత్రాలు సమర్పిస్తున్నారు. స్పీచ్ థెరపీ, ఆక్యుపేషనల్, ఫిజియోథెరపీలలో నైపుణ్యం కలిగిన అర్హులను నియమించాలని కోరుతున్నారు. గతప్రభుత్వ హయాంలో ఎంతోమంది ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను, మండలస్థాయి, జిల్లాస్థాయి ప్రభుత్వ అధికారులను కలిసి ప్రత్యేక అవసరాల చిన్నారుల చికిత్స కోసం అభ్యర్థించి, వినతిపత్రాలు సమర్పించినా ప్రయోజనం శూన్యమని వాపోతున్నారు. అరకొర సౌకర్యాలతో నడుస్తోన్న భవిత సెంటర్లపై కూటమి ప్రభుత్వమైనా దృష్టి సారించాలనీ కోరుతున్నారు. అభం శుభం తెలియని చిన్నారుల చికిత్సకొరకు ప్రభుత్వమే ప్రత్యేకంగా దృష్టి సారించాలనీ విజ్ఞప్తి చేస్తున్నారు.

భవిత సెంటర్లు - ఆవశ్యకత

ప్రతి శిశువూ పత్యేకం. మరికొందరు పిల్లలు అదనపు ప్రత్యేక అవసరాలను కలిగి ఉంటారు. మందబుద్ధి, అపరిపక్వత, దృష్టి, జ్ఞానం, సాంఘిక/ భావనాత్మక, భావప్రసార మరియు శారీరక అభివృద్ధిలో జాప్యం ఉన్న పిల్లలను స్పెషల్లీ నీడెడ్ చిల్డ్రన్ గా గుర్తించడం జరిగింది. వీరిలో శారీరక, మానసిక అభివృద్ధి ఆలస్యంగా జరుగుతుంది. వైద్యపరిభాషలో వీటిని ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్, పర్వాసివ్ డెవలప్మెంట్ డిజార్డర్ మరియు మేధోపరమైన వైకల్యం అని పిలుస్తారు. దైవనిర్ణయం వల్లనో, జన్యుపరమైన కారణాలవల్లనో ప్రత్యేక అవసరాల కలిగిన పిల్లలు జన్మిస్తారు. వీరిని సాధారణస్థితికి తీసుకువచ్చేందుకు పిల్లల తల్లిదండ్రులు ఎంతో ఆవేదనతో, మనోవేదనతో అధికారులను కలిసి విన్నవించు కుంటున్న విషయాలు ఇవి. వారికి సాధారణ ఆసుపత్రులలోనూ, క్లినిక్ లలోనూ చికిత్స చేసేందుకు తగిన సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంతో తాము ఆవేదనకు గురి అవుతున్నానీ. ఇలాంటి పిల్లలకు ప్రారంభ దశలోనే జోక్యం చేసుకొని సేవలను అందించినట్లయితే, పిల్లల్లో గల అభివృద్ధి జాప్యాన్ని అధిగమించవచ్చని వారు కోరుతున్నారు. స్పీచ్ థెరపీ ద్వారా మాటలు నేర్పించడం, బిహేవియర్ థెరపీ మరియు ఆక్యుపేషనల్ థెరపీ వంటి చికిత్సలు అందించడం ద్వారా సత్ఫలితాలు సాధించే అవకాశం ఉంది. ఐతే, ఈ సేవలు అందించడానికి నిపుణులైన డాక్టర్లు, ఓర్పు, సహనం కలిగిన శిక్షకులు, సంరక్షకులు మరియు సమాజ భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుంది. కానీ ఓపికగా, సహనంతో మా పిల్లలకు ప్రత్యేక తర్ఫీదునిచ్చే మానసిన నిపుణులుగానీ, బిహేవియర్ థెరపీ, స్పీచ్ థెరపీ ద్వారా చికిత్స అందించే శిక్షకులు భవిత సెంటర్లలో అందుబాటులో లేరు. ఇలాంటి పిల్లలకు ప్రారంభ దశలోనే జోక్యం చేసుకొని సేవలను అందించినట్లయితే, పిల్లల్లో గల అభివృద్ధి జాప్యాన్ని అధిగమించవచ్చన్న అవగాహన కూడా చాలామంది తల్లిదండ్రులకు ఉండడం లేదు. తమ పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని అభ్యర్థిస్తున్నారు. పిల్లల తల్లిదండ్రులుగా అన్నిరకాల సహాయ సహకారాలు అందించేందుకు సంసిద్ధంగా ఉన్నామని తెలియ జేస్తున్నారు. స్పెషల్లీ నీడెడ్ చిల్డ్రన్ ను సాధారణ పిల్లల మాదిరిగా మార్చాలంటే ప్రత్యేక థెరపీలు అవసరం. అదికూడా ఏడాది నుంచి 6 సంవత్సరాల వయస్సులోపల ఈ థెరపీలు చేయిస్తేనే ఫలితాలు మెరుగ్గా ఉండే అవకాశం ఉన్నందున నిపుణులైన శిక్షకులను, థెరపిస్టులను భవిత సెంటర్లలో నియమించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నక్కపల్లి సీహెచ్సీలో కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సుల నిరసన

నక్కపల్లి(మేజర్ న్యూస్)

నక్కపల్లి సీహెచ్సీలో గత కొన్నాళ్ల నుంచి పనిచేస్తున్న కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు ప్రతీ రోజూ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. శుక్రవారం ఆస్పత్రి బయట కాంట్రాక్ట్ సిబ్బంది, స్టాఫ్ నర్సులు తమకు న్యాయం చేయాలని, కొత్తగా వచ్చిన జీవో నంబర్-115ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పదేళ్లుగా పనిచేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని కోరుతున్నారు.

సమస్యల పరిష్కారంలో..

(మొదటి పేజీ తరువాయి)

6 కిలోమీటర్ల రోడ్డు నిర్మించాలని కోరారు. చింతపల్లి మండలం బలపం పంచాయతీ జోహారు గ్రామస్తులు కె.రామారావు, వి.నాగరాజు తదితరులు కోరుకొండ ఆర్ అండ్ బి రోడ్డు నుండి జోహారు గ్రామం వరకు 6 కిలోమీటర్ల రోడ్డు నిర్మించాలని వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో డి. ఆర్. ఓ. బి. పద్మావతి, ఎన్డీసి వివి ఎస్. శర్మ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ భాషా, గిరిజన సంక్షేమశాఖ ఇఇలు కె.వేణుగోపాల్, డి.వి.ఆర్ ఎం.రాజు, డి.పి.ఓ కొండల రావు, గిరిజన సంక్షేమ శాఖ డి.డి. ఐ.కొండలరావు, ఐసిడి ఎస్ పి.డి. సూర్యలక్ష్మి, డి.ఆర్.డి.ఏ పి.డి వి.మురళి, ఐటిడిఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల సహకారంతో..

(మొదటి పేజీ తరువాయి)

మురళీధరరావు, రామకృష్ణ లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అధికారి బి దయానిధి, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ రామారావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీధర్ లకు అందజేశారని కలెక్టర్ తెలిపారు. సంబంధిత కంపెనీల నుండి సేకరించిన 12,500 దోమతెరలను జిల్లాలో పంపిణీకి చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. పారిశ్రామికవేత్తలు సహకారంతో త్వరలో మరిన్ని దోమతెరలు పంపిణీ చేయడానికి చర్యలు చేపడతామన్నారు.

ప్రైవేటీకరణ కోసం..

(మొదటి పేజీ తరువాయి)

ఎటువంటి తప్పుడు నిర్ణయం తీసుకున్నా అందుకు రాష్ట్రంలో అధికారంలో వున్న కూటమి ప్రభుత్వమే మూల్యం చెల్లించుకో వలసి వస్తుంది. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మోడీ మొండి తనాన్ని వ్యతిరేకించి 32 మంది బలిదానం వల్ల వచ్చిన విశాఖ ఉక్కును రక్షించుకోవాల్సిన బాధ్యత వుంది. లేదంటే ఏపీలో కూట మి ప్రభుత్వం తన మనుగడనే కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని గ్రహించాలి.

ముంపు ప్రాంతాల్లో మోటార్ సైకిల్‌పై మంత్రి నారాయణ

(మొదటి పేజీ తరువాయి)

అలాగే 282, 284 సచివాలయాల పరిధిలో పర్యటించామన్నారు. విజయవాడ 64వ వార్డులో ఎన్.ఎన్.సి బోస్ నగర్, కండ్రిక ప్రధాన రోడ్డుకు ఆనుకుని వున్న అంతర్గత కాలనీలు, వీధులలో వరద నీరు, మురుగు నీరు కాలు వలలో చేరినందున ఆయా ప్రాంతాలలో నీటి నిల్వలను మున్సిపల్ మంత్రి మోటా ర్ సైకిల్ పై పరిశీలిస్తూ శుక్రవారం ఉదయం పర్యటించి సాయంత్రం సమయానికి గల్ఫర్ మిషన్ లతో ఆ నీటిని తొలగించాలని తదుపరి ఫైర్ఇంజన్ల సహాయంతో బురదను తీసివేసి పరిశుభ్రపరిచే చర్యలను చేపట్టాలని ఆదేశించగా మురుగు నీటిని, బురదను తొలగించే కార్యక్రమాలను చేపట్టి పూర్తి చేయడం జరిగిందని కమీషనరు తెలిపారు. ఆ వరద నీటిని పూర్తిగా తొలగించిన పిదప పారిశుద్ధ కార్మికులచే రోడ్లను పరిశుభ్రపరుస్తున్నామని ఆయన తెలిపారు. జివిఎంసి నుండి విజయవాడ వరద ముంపు ప్రాంతాలలో 1500 కు పైగా పారిశుధ్య కార్మికులు 27వ వార్డు నుండి 64వ వరకు పలు వీధులలో, కాలనీలలో నిత్యం పారిశుధ్య పనులు చేపట్టి నిరంతరం సహాయక చర్యలలో పాల్గొంటూ విధులు నిర్వహిస్తున్నారని, మున్సిపల్ మంత్రి ఆదేశాల మేరకు తనతో పాటు అధికారులు నిత్యం వరద ముంపు ప్రాంతాలలో పర్యటిస్తూ బాధితులకు కావలసిన మౌళిక సదుపాయాలను, నిత్యావసర వస్తువుల అందజేత కార్యక్రమాలను చేపడుతున్నామని కమీషనరు తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, సహాయ వైద్యాధికారి డాక్టర్ ఎన్.కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

స్టీల్ ప్లాంట్‌పై కేంద్ర మంత్రులతో చర్చించాం: మంత్రి రాజశేఖర్

గాజువాక, మేజర్ న్యూస్

విశాఖ స్టీల్‌ప్లాంట్ విషయంపై కేంద్ర మంత్రులతో చర్చించామని, త్వరలో సానుకూల నిర్ణయం వెలువడుతుందని ఆశిస్తున్నామని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. స్టీల్‌ప్లాంట్లో శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమరస్వామి, కార్యదర్శులను ఢిల్లీలో ఇటీవల కాలంలో కలిసి స్టీల్ ప్లాంట్ ప్రస్తుత పరిస్థితిని వివరించామన్నారు. ప్లాంట్కు సహకారం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని, ఆర్థిక సహాయం చేయటానికి సిద్ధపడిందన్నారు. సెయిల్లో స్టీల్ ప్లాంటును కలిపితే ప్లాంట్కు అన్ని విధాల మంచిదని వివరించామని, ఈ దిశగా ప్రయత్నాలు చేయాలని కోరామన్నారు. స్టీల్‌ప్లాంట్లో విపత్కర పరిస్థితులు ఉన్నాయని, దీనిపై కేంద్రంస్పందించాలన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, ప్రభుత్వ రంగంతోనే దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. ప్లాంట్ కార్మికుల ప్రధాన సమస్యలు పరిష్కారానికి ఇంటక్ ఎనలేని కృషి చేస్తుందన్నారు. కార్యక్రమం లో అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు, నాయకులు కారు రమణ, బిఎన్ రాజు, కొవిరి అవతారం, జీవీ.సుబ్బయ్య, రమణమూర్తి, కొమ్ము ప్రసాద్, మద్దిఅప్పల రాజు, బీబీ. జగదీష్, డి.మోహన్, పోతారెడ్డి, నగేష్, గోపాల్రాజు, దేముడు,వేణు బాబు, ఎస్ఏ.నాయుడు, రాధోడ్, వేణువర్మ, సింహాచలం, ఈశ్వరరావు ,సుబ్బారావు, గోపినారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత హీ-2024 కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

తల్లిపేరుతో ఒక మొక్కను నాటాలని, విద్యుత్ పొదుపు, నీటి ఆదా, ప్లాస్టిక్ నిరోధం, తాగు నీటి క్లోరినేషన్ ప్రక్రియ, ఆరోగ్యకరమైన జీవన విధానం తదితర అంశాలపై విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులకు చెప్పారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వాల్ పెయింట్స్ వేయాలన్నారు. ఏపీ సంపూర్ణ స్వచ్ఛతలో భాగంగా చెత్తచెదారం ఉండే ప్రాంతాలను గుర్తించి చర్యలు చేపట్టాలని, ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించాలని సూచించారు. రోడ్లు, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో, ఇతర పబ్లిక్ ప్రాంతాల్లో పరిశుభ్రతా చర్యలు చేపట్టాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. నీటి నిల్వలు ఉన్న చోట బ్లీచింగ్ చల్లడం, ఘన వ్యర్థాలను తరలించడం, పార్కులు, డ్రైనేజ్, విద్యా సంస్థలు, వాణిజ్య సముదాయాల క్లీనింగ్, పబ్లిక్ స్థలాల్లో సుందరీకరణ పనులు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యకలాపాల్లో డ్రోన్లను వినియోగించాలని సూచించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు, ఇతర పోటీలు నిర్వహించి విద్యార్థుల్లో అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు పరిశుభ్రంగా ఉండేలా చిన్నారులకు చేతులు శుభ్రం చేసుకోవటంపై చెప్పాలని సూచించారు. మనం - వనం మాదిరిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. విద్యార్థులు, ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ ర్యాలీలు, అవగాహన శిబిరాలు నిర్వహించాలని చెప్పారు. ఏఏమూడో పిల్లర్ అయిన సఫాయిమిత్ర సురక్ష షివిరిస్ లో భాగంగా పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్య సేవలందించాలని సూచించారు. బాలల సురక్ష కార్యక్రమాలు, వాక్సినేషన్ డ్రైవ్, పోషకాహార పంపిణీ, వైద్య భీమా నమోదుకు సహకారం అందించాలని నిర్దేశించారు. మూడు రకాలుగా అన్ని మండల కేంద్రాల్లో, జీవీఎంసీ పరిధిలో, నియోజక వర్గాల పరిధిలో జరేగా కార్యక్రమాల్లో ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు. అక్టోబర్ 02వ తేదీన స్వచ్ఛ భారత్ దివాస్ పేరుతో ముగింపు వేడుకలను నిర్వహించాలని, విజయవంతం అయ్యేలా అధికారులు చొరవ తీసుకొని పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో భాగంగా స్వచ్ఛత హీ - 2024కు సంబంధించిన గోడపత్రికను కలెక్టర్, ఇతర అధికారుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాయింట్ పోలీస్ కమిషనర్ ఫక్కీరప్ప, ఎస్.డి.సి. సీతారామ మూర్తి, జీవీఎంసీ ఏడీసీ రమణమూర్తి, జడ్పీ సీఈవో సత్యనారాయణ, డీపీవో శ్రీనివాసరావు, సీపీవో శ్రీనివాసరావు, డ్వామా పీడీ సందీప్, డీఆర్డీఏ పీడీ శోభారాణి, డీఈవో చంద్రకళ, సోషల్ వెల్ఫేర్ డీడీ రామారావు, డీఎం%ఉ%హెచ్వో జగదీశ్వరరావు, ఐసీడీఎస్ పీడీ జయదేవి, పీసీబీ ఈఈ ముకుందరావు, టూరిటం అధికారి జ్ఞానవేణి, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధికి

శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్‌కు చెక్కును అందజేశారు. సమాజానికి అవసరమైనపుడు సహాయ సహకారాలు అందించడంలో విశాఖ పోర్ట్ యాజమాన్యం, సిబ్బంది ఎప్పుడు ముందు వరుసలో ఉంటారు. విజయవాడ వరదలకు సంబంధింది సెప్టెంబర్ 9 న పోర్ట్ కార్మిక సంఘాలు మరియు అధికారుల సంఘాలతో చర్చించి, వరద బాధితుల కోసం ఒక రోజు వేతనాన్ని సీఎం సహాయ నిధికి అందించాలని నిర్ణయించారు. కార్మిక సంఘాలు ఒక రోజు బేసిక్ వేతనాన్ని విరాళంగా ఇవ్వడానికి అంగీకరించగా, అధికారుల సంఘం ఒక రోజు బేసిక్ వేతనం మరియు ఒక రోజు డీఏ ఇవ్వడానికి అంగీకరించింది. రూ.45,81,770/- లను సిబ్బంది, అధికారుల నుంచి, రూ.54,18,230/-లను సిఎస్ఆర్ నిధి నుంచి వెరసి మొత్తం రూ.1.00 కోటి రూపాయలు సీఎం సహాయనిధికి అందించేందుకు పోర్ట్ చైర్మన్ డా.ఎం. అంగముత్తు ఆమోదం ఆమోదం తెలిపారు. వరద బాధితులను సహాయం చేయడానికి స్టేక్‌హెల్డర్లు మరియు స్టీవిడోర్ సంఘాలను ఉదారంగా విరాళాలు ఇవ్వాలని చైర్మన్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

మాజీ మావోయిస్టు కుటుంబానికి బాసటగా ఎమ్మెల్యే గౌతు శిరీష

పలాస, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్

శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం పలాస కాశిబుగ్గలో ఓ తల్లి బిడ్డ కోసం పడుతున్న వేదనకు మరో అమ్మ మనసు తోడయ్యింది. ఆ వ్యక్తి ఆచూకీ కోసం బాసటగా నిలిచారు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష. ఈ మేరకు శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం స్పందన నిర్వహించగా, ఆ సమస్యను పలాస ఎమ్మెల్యే ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. మందస

నక్కపల్లి ఎంఈవో -2గా వి.నూకరాజు నియామకం

నక్కపల్లి(మేజర్ న్యూస్)

నక్కపల్లి మండలం విద్యాశాఖ ఎంఈవో-2గా, సీనియర్ హెచ్ఎం వేమగిరి నూకరాజు నియమితులయ్యారు. ప్రస్తుతం ఈయన దేవవరం హెచ్ఎంగా పనిచేస్తున్నారు. గతంలో మూడు పర్యాయాలు మండల విద్యాశాఖాధికారిగా వేమగిరి ఎంతో సమర్థవంతంగా పని చేశారు. మరలా ఎంఈవో-2గా విద్యాశాఖ ఆయన్ని నియమించింది. శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు మండలంలో ఉన్న ఉపాధ్యాయులు, పలువురు అధికారులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

గాజువాక సిఐ గా బాధ్యతలు స్వీకరించిన పార్థసారథి

గాజువాక, మేజర్ న్యూస్

గాజువాక లా అండ్ ఆర్డర్ సిఐగా పార్థసారథి శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. గాజువాక పోలీస్ స్టేషన్ సిఐగా ఇప్పటివరకు పనిచేసిన శ్రీనివాసరావును విఆర్ఓ పంపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో విశాఖ సిటీ లో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేశానని గాజువాక పై అవగాహన ఉందన్నారు. గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు కాపాడుతానన్నారు.ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని అదేవిధంగా ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారు నేరుగా సమస్యలను తన దృష్టికి తీసుకుని రావాలన్నారు. ఫిర్యాదు దారుల సమస్యల పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

కర్ణాటక మాజీ ఉప ముఖ్యమంత్రి అశోక్ ను కలిసిన కేఎన్ఆర్

గాజువాక, మేజర్ న్యూస్

కర్నాటక రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, ప్రస్తుత అసెంబ్లీ హౌస్, ప్రతిపక్ష బిజెపి నేత ఆర్ అశోక్ ని మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ నీ గాజువాక బెస్ట్ వెస్ట్రన్ రామచంద్ర హోటల్‌లో గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మర్యాద పూర్వకంగా కలిశారు.గాజువాక నియోజకవర్గంలో బిజెపి సభ్యత్వ నమోదు సర్వ వేగంగా జరుగుతుందని వారికి తెలిపారు. ఈ సందర్భంగా కర్ణాటక ఉప ముఖ్యమంత్రి కూటమి ప్రభుత్వ కేంద్ర పథకాలు ప్రజలకు అందే విధంగా చూడాలన్నారు. అనంతరం నాయకులు అందరూ కలసి మధ్యాహ్న భోజనం చేసారు. కార్యక్రమంలో నాయకులు సురేంద్రమోహన్,కృష్ణంరాజు,పొలిమేర శ్రీను,నాగేశ్వరావు,బొత్స దిలీప్,వెన్నా శ్రీరామమూర్తి, జగదీష్,రంగనాయకులు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అరవిందో ఫార్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దోమ తెరలు వితరణ

అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్

వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థుల ఆరోగ్యం కోసం అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ సూచనలతో తమ అరవిందో ఫార్మా ఫౌండేషన్ ద్వారా అరవిందో సి ఎస్ ఆర్ కార్యక్రమాల్లో భాగంగా 2500 దోమతెరలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అప్పగించామని అరవిందో అడ్మిన్ క్లస్టర్ హెడ్ హెచ్.వి రామకృష్ణ, తెలిపారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ దయానిధికి ఫార్మా అరబిందో ఫౌండేషన్ తరపున సి ఎస్ ఆర్ నిధులలో 5.5 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన 2500 దోమతెరలను అప్పగించారు. ఈ సందర్భంగా అరబిందో ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ తన ఫౌండేషన్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.ప్లాంట్ హెడ్ పుల్ సింగ్ ,హెచ్ఆర్ గౌరీ శంకర్ ,అడ్మిన్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

కేదార్ నాథ్లో చిక్కుకున్న యాత్రికులకు గమ్యస్థానాలకు చేర్చాలి

విజయనగరం సెప్టెంబర్ 13(మేజర్ న్యూస్):

కేదార్నాథ్లో దో దాం యాత్రకు వెళ్లి.. అక్కడ చిక్కుకుపోయిన యాత్రికులను తక్షణమే హెలికాప్టర్ సర్వీసుల ద్వారా వారి వారి గమ్యస్థానాలకు చేర్చాలని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఢిల్లీలోని రెసిడెన్స్ కమిషనర్ను అభ్యర్థించారు. గురువారం వాతావరణం అనుకూలించకపోవడంతో ఆకస్మాత్తుగా హెలికాప్టర్ సర్వీసులు నిలిచిపోయాయి. దీంతో తిరుగు ప్రయాణం అవ్వాల్సిన సుమారు 20 మంది భక్తులు కేదార్నాథ్లో చిక్కుకుపోవడంతో.. వారందరిని రక్షించేందుకు ఎంపీ అప్పలనాయుడు గారు భారత ప్రభుత్వంలోని ఉన్నతాధికారులతోను, కేంద్ర విమానయాన మంత్రిత్వ శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ని ఫోన్ల ద్వారా సంప్రదించి మోనిట రింగ్ ను కొనసాగిస్తున్నారు. అలాగే సి ఎం ఓ, పి ఎం ఓ కార్యాలయాలకు కూడా సమాచారాన్ని అందజేసి కేదార్నాథ్లో చిక్కుకుపోయిన భక్తులను తక్షణమే హెలికాప్టర్ సర్వీసులను సమకూర్చి.. సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. కేదార్నాథ్లో చిక్కుకుపోయిన వారిలో ఆంధ్రప్రదేశ్కు చెందిన సుమారు 16 మంది భక్తులు ఉన్నారని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. కేదార్నాథ్లో చిక్కుకుపోయిన భక్తులు చలి, వర్షం లకు గురై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జీరో డిగ్రీస్ చలిలో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్రమంత్రి గౌరవ శ్రీ రామ్మోహన్ నాయుడు కి వివరించారు. ఆక్సిజన్ లెవెల్స్ కూడా పడిపోవడంతో భక్తులందరూ ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. కనుక తక్షణమే ప్రత్యేకించి హెలికాప్టర్ సర్వీసులను ఏర్పాటు చేయడం ద్వారా కేదార్నాథ్లో చిక్కుకుపోయిన భక్తులందరినీ వారి వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు సహాయక చర్యలను చేపట్టాల్సిందిగా ఢిల్లీలోని రెసిడెన్స్ కమిషనర్ వారిని కూడా అప్పలనాయుడు అభ్యర్థించారు.

సంకట మోచన గణపతి ఆలయంలో కుంకుమ పూజలు

గాజువాక ,మేజర్ న్యూస్

వరసిద్ధి వినాయక నవరాత్రి పూజ మహోత్సవంలు జీవీఎంసీ 76 వ వార్డు నడుపూరు సంకట మోచన గణపతి ఆలయంలో గణపతి ఉత్సవాలను ఆలయ కమిటీ అధ్యక్షుడు మంత్రి నరసింహమూర్తి అద్వర్యంలోఘనంగానిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నాడు మహిళలచే కుంకుమ పూజలు చేయించారు.కార్యక్రమానికి పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమ పూజలు చేశారు.ఈ సంద్రభంగా సంకట మోచన గణపతిని ప్రేత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఈ కుంకుమ పూజ కార్యక్రమంలో 76 వ వార్డు వై ఎస్ ఆర్ సి పి నాయకుడు మంత్రి శంకర్ నారాయణ,డీసీఎంఎస్ మాజీ చైర పర్సన్ పల్లా చిన్నతల్లి,నాయకులు పెంటారావు, కులుకూరి శ్రీను,శీర చిన్నారావు,హౌసింగ్ బోర్డ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ ,తిరుమల రెడ్డి,ఇంటక్ నాయకుడు నీరుకొండ రామచంద్రరావు,కమిటీ సభ్యులు పీవీ నగేష్ అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నవరాత్రులు సందర్భంగా భారీ అన్నసంతర్పణ

చీపురుపల్లి సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్:

గణేష్ ఉత్సవాల్లో భాగంగా పట్టణం లావేరు రోడ్డు గవిడి వీధిలో వినాయక చవితి పండుగ సందర్భంగా శుక్రవారం భారీ అన్నసంతర్పణ నిర్వహించారు. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. టీడీపీ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు రౌతు కాము నాయుడు, గవిడి నాగరాజు, రామచంద్రుడు, సబ్బీ సోనియా ఆరతి సాహు, మహంతి అప్పల నాయుడు, జనసేన నాయకుడు వి శ్రీనివాసరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంజాయి ని అక్రమంగా నిల్వ ఉంచిన ఐదుగురు అరెస్ట్

విజయనగరం వన్ టౌన్ సి. ఐ. ఎస్. శ్రీనివాసరావు

విజయనగరం క్రైమ్ సెప్టెంబర్ 13, మేజర్న్యూస్

విజయనగరం పట్టణంలోని డాబా గార్డెన్ సమీపంలో గంజాయిని అక్రమంగా నిల్వ ఉంచిన ఐదు వ్యక్తులను పట్టుకుని అరెస్ట్ చేసినట్లు విజయనగరం వన్ టౌన్ సిఐ ఎస్ శ్రీనివాసరావు తెలిపారు శుక్రవారం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో అయన మాట్లాడుతూ పట్టణంలోని డాబా గార్డెన్ జగన్నాధస్వామి టెంపుల్ ఎదురుగా ఉన్న నిర్మాణంలో ఉన్న భవనం లో బెహరా సంతోష్ కుమార్, వాసుపల్లి విజయ్, బోడసింగ్ లోహిత్,చందుతో పాటు మరో జ్యువినల్ ను రెడ్ హ్యాండెడ్ పట్టుకున్నమన్నారు డాబా గార్డెన్లోని జగన్నాథ్ టెంపుల్ ఎదురుగా ఉన్న కన్స్ట్రక్షన్ బిల్డింగులు గంజాయిని నిల్వ ఉంచినట్లు వచ్చిన సమాచారం మేరకు పట్టు కున్నా మని పేర్కొన్నారు వారి వద్ద నుంచి రెండు కేజీలు 250 గ్రాముల గంజాయి, రూ.950 నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు.

అయ్యప్ప ఆలయ స్లాబ్ పనులు పూర్తి

చీపురుపల్లి సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్:

పట్టణ శివారులో నిర్మితమవుతున్న అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా ఆలయ స్లాబ్‌ను శుక్రవారం పూర్తి చేసారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల వద్ద నుంచి సేకరించిన విరాళాలతో సుమారు రూ.3.5 కోట్ల అంచనా వ్యయంతో అయ్యప్ప ఆలయ నిర్మాణం జరుగుతోంది. మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ స్లాబ్ పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు అప్పికొండ ఆదిబాబు, ఎస్ వి జి శ్రీనివాసరావు, గంట్యాడ విష్ణు, గుడ్ల శ్రీనివాసరావు, డి రవి, బాల నాగులతో పాటు ఇప్పిలి తిరుమలరావు, గంట్యాడ అప్పలరాములు, దాతలు పాల్గొన్నారు.

5.3 కిలోల గంజాయి స్వాధీనం

విజయనగరం క్రైమ్, సెప్టెంబర్ 13 (మేజర్ న్యూస్):

ఒడిస్సా రాష్ట్రం నుండి తమిళనాడుకు అక్రమంగా తరలిస్తున్న 5.3 కేజీల గంజాయిని ఆనంద్ సెల్వన్ దొరైను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం విశాఖ రైల్వే కోర్టుకు తరలించినట్లు జి ఆర్ పి ఎఫ్ ఎస్ఐ బాలాజీ రావు తెలిపారు.

ఎం.ఎస్.ఎం.ఈ.లను ప్రోత్సహించేలా త్వరలో నూతన విధానం

క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్టు ద్వారా రూ.5 వేల కోట్లు ఋణ సౌకర్యం : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

దత్తిరాజేరు(మేజర్ న్యూస్)

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించేలా త్వరలో నూతన ఎం.ఎస్.ఎం.ఈ. విధానాన్ని రాష్ట్రంలో అమల్లోకి తీసుకువస్తున్నట్లు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత మరియు సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం లోసమావేశం అనంతరం ఒక ప్రచురణ విడుదల చేసారు.రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను మరింత బలోపేతం చేసే దిశగా పలు నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సచివాలయంలో సమీక్ష జరిగినట్లు ఆయన తెలిపారు. 2014-19 మధ్య కాలంలో ఎమ్.ఎస్.ఎం.ఈ.లను ప్రోత్సహిస్తూ పలు విధానాలు అమలు చేయడంతో పాటు 2018 లోనే ఎం.ఎస్.ఎం.ఈ. డెవలెప్మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి కేంద్ర నిధులను పెద్ద ఎత్తున వినియోగించుకోవడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో ఆ విధానాలు అన్నీ పూర్తిగా నీరుగారిపోయాయని, ఎమ్.ఎస్.ఎం.ఈ.లు పలు ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగిందన్నారు. దాదాపు రూ.1,500 కోట్ల మేర ప్రోత్సహకాలను ఎమ్.ఎస్.ఎం.ఈ. చెల్లింపు చేయకుండా నిలుపుదల చేసిందన్నారు. అటువంటి ఇబ్బందికర పరిస్థితులను అన్నింటినీ అధిగమిస్తూ ఎమ్.ఎస్.ఎం.ఈ.ల్లో నూతనోత్సహాన్ని తీసుకువచ్చే విధంగా తగు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఎటు వంటి కొలేటరల్ గ్యారెంటీ లేకుండా ఎమ్.ఎస్.ఎం.ఈ.లకు దాదాపు రూ.5 వేల కోట్ల మేర ఋణ సౌకర్యం కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం అమలు పర్చే క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్టుకు రూ.100 కోట్ల గ్రాంట్ ను ముఖ్యమంత్రి ప్రకటించడం జరిగిందన్నారు. ర్యాంప్ కార్యక్రమం క్రింద రాష్ట్రానికి రూ.100 కోట్ల మేర నిధులను కేంద్రం మంజూరు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని జనరల్ స్టోర్స్, కిరాణా షాపులు మొదలుకొని అన్ని ఎం.ఎస్.ఎం.ఈ.లను రిజిష్టరు చేసి వాటి అభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడంతో పాటు మార్కెటింగ్ సౌకర్యాన్ని పెంపొందిస్తూ, వృత్తి నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. కామన్ ఫెసిలిటీస్ కేంద్రాలను ఏర్పాటు చేసి అన్ని రకాల ఎం.ఎస్.ఎం.ఈ.లను పూర్తి స్థాయిలో బలోపేతం చేసేందుకు, వాటికి అవసరమైన మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆయన తెలిపారు. జిల్లాల విభజనకు ముందు 13 ఉమ్మడి జిల్లాల్లోనే జిల్లా పరిశ్రమల కేంద్రాలు ఉన్నాయని, అవి కూడా అంతంత మాత్రంగానే పనిచేస్తున్నాయన్నారు. వాటితో పాటు నూతన జిల్లాల్లో కూడా జిల్లా పరిశ్రమల కేంద్రాలను ఏర్పాటు చేసి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఆయా కేంద్రాలను అనుసంధానం చేసి ఎం.ఎస్.ఎం.ఈ.లకు అవసరమైన అత్యుత్తమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఏ.పి.ఐ.ఐ.సి.ల్లో ఎంతో భూమి అందుబాటులో ఉందని, ప్రస్తుతం ఉన్న పార్కులకు అదనంగా మరో 50 పార్కులను, పిపిపి విదానంలో మరిన్ని పార్కులను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ట్రేడ్ ప్రొమోషన్ కార్పొరేషన్‌ను కూడా బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టనున్నామన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతలో వృత్తి నైపుణ్యాన్ని అభివర్ధించేందుకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను కూడా పెద్ద ఎత్తున చేపట్టేం దుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అచ్యుతాపురం పూడిలో రూ.250 కోట్లతో టెక్నాలజీ కేంద్రాన్ని ఇప్పటికే ఏర్పాటు చేసి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అమరావతిలో కూడా మరో టెక్నాలజీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ రెండు కేంద్రాలను అనుసంధానం చేస్తూ హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో మరో పది కేంద్రాలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతలో వృత్తి నైపుణ్యాన్ని పెద్ద ఎత్తున పెంచేందుకు పటిష్టమైన చర్యలను చేపడుతున్నట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలియజేశారు.

పట్టుకున్న పిడీఎస్ బియ్యాన్ని పరిశీలించిన డిఎస్ఓ

చీపురుపల్లి సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్:

రెవిన్యూ డివిజన్ పరిధిలోని మెరక ముడిదాం మండలంలో శ్రీకాకుళం ఎన్ఫోర్స్మెంట్, విజిలెన్స్ విభాగం అధికారులు పట్టుకున్న రేషన్ బియ్యాన్ని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మధుసూదనరావు శుక్రవారం పరిశీలించారు. పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దార్, రెవిన్యూ పర్యవేక్షణ అధికారి, విఆర్ వోల ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు చేసిన తనిఖీల్లో పట్టుబడిన అక్రమ పిడీఎస్ బియ్యం 37,600 కేజీలు సీజ్ చేసి చీపురుపల్లి ఎంఎల్ఎస్ కేంద్రం ఇంచార్జికి అప్పగిం చారు. సదరు బియ్యంను జిల్లా పౌరసరఫరాల అధికారి మధుసూదనరావు పరిశీలించారు.

ఎస్ఐ టి.మల్లేశ్వరరావుకు శుభాకాంక్షలు

దేవరాపల్లి, సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్

ఇటీవల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన టి.మల్లేశ్వరరావును మండల జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐ ను కలిసిన వారిలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, తమరాన సూరిబాబు, పైడా మధు, దుర్గారావు, పవన్, వెంకటేష్ ఉన్నారు.

జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలి

యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అవనాపు విక్రమ్

విజయనగరం టౌన్, సెప్టెంబరు 13, మేజర్ న్యూస్ :

జిల్లా నుంచి 49వ రాష్ట్రస్థాయి యోగాసన పోటీలకు వెళ్తున్న క్రీడాకారులు తమ ప్రతిభనుచాటి, జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని విజయనగరం జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు అవనాపు విక్రమ్ ఆకాంక్షించారు. జిల్లా నుండి రాష్ట్రస్థాయికి ఎంపికైన 30 మంది క్రీడాకారులు అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లేందుకు పయనమయ్యారు. వారందినీ అసోసియేషన్ అధ్యుక్షులు విక్రమ్ అభినందించారు. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ యోగాకు విశేష ప్రాధాన్యం లభిస్తోందని, ప్రధాని మోదీ సైతం ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. యోగ క్రీడ గానే కాక ఆరోగ్యానికి మనోవికాసానికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని, మన సంస్కృతి సంప్రదాయాల్లో యోగా భాగమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ క్రీడా సంఘం కార్యదర్శి సిహెచ్ వేణుగోపాల్, జిల్లా యోగ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ భమిడిశెట్టి సన్యాసిరావు, యోగా శిక్షకులు, యోగా క్రీడాకారులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్

పార్వతీపురం రూరల్ సెప్టెంబర్ 13 (మేజర్ న్యూస్)

పట్టణంలో గల టిఆర్ఎస్ పాఠశాలలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు సందర్శించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మై స్కూల్ మై ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ఆయన శుక్రవారం పాఠశాల సందర్శించి విద్యార్థులకు హాజరు అందుతున్న పౌష్టికాహార తదితర అంశాలపై పరిశీలించారు. ప్రిన్సిపాల్‌తో మాట్లాడి ఉపాధ్యాయులు, పిల్లల యొక్క హాజరు పట్టికను పరిశీలించారు.అనంతరం 6,7,8,9,10 తరగతుల పిల్లలతో పరిచయ వేదికను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యాబోధన జరుగు విధానం కోసం అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా విద్యార్థులు సబ్జెక్టులో వెనుకబడితే వారిపై ప్రత్యేక దృష్టి సారించి విద్యా ప్రమాణాలు పెంచాలని సూచించారు.

సీతారాం ఏచూరి మరణం శ్రమ జీవులందరికీ తీరని లోటు

సిపిఎం పార్టీ జిల్లా నాయకులు: గండి నాయినిబాబు

కే కోటపాడు,సెప్టెంబర్ 13 (మేజర్ న్యూస్)

మండల కేంద్రం కె కోటపాడు లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కి నివాళులర్పించారు,ఈ సందర్భంగా సిపిఎం పార్టీజిల్లా నాయకులు గండి నాయన బాబు మాట్లాడుతూ కార్మిక కర్షక కష్టజీవులకు అండగా నిలబడి,పార్లమెంటు బయట నిత్యం శ్రమజీవులు కోసం తన జీవితాన్ని త్యాగం చేసి, మహా ధన్యజీవి, విద్యార్థి దశ నుండి ఉద్యమాలు బాట పెట్టిన సీతారామఏచూరి మరణం భారతదేశ శ్రమజీవులు అందరికీ తీరని లోటు అని సిపిఎం పార్టీకి కూడా అతను లేని లోటు తీర్చలేనిదని ఢిల్లీ జేఎన్యూలో మూడుసార్లు అధ్యక్షునిగా 2002 నుండి 2018 వరకు రాజ్యసభ సభ్యుడిగా శ్రమజీవులు కష్టజీవులు రైతులు ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని శ్రమజీవులు గొంతును రాజ్యసభలో వినిపించారు, 2004 యు పియే ప్రభుత్వంలో భారతదేశ శ్రమజీవులు అందరికీ ఉపయోగకరమైన చట్టాలు తే వడంలో కీలకపాత్ర వహించారు, ఇండియా వేదిక బలపడడానికి ఎంతో కృషి చేశారు, సీతారామఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అందరినీ కోరారు, ఏచూరి చిత్రపటానికి ఎం. లక్ష్మీ పూలదండ తో అలంకరించారు, సిఐటి యు మండల కార్యదర్శి ఎర్ర దేవుడు అధ్యక్షత వహించారు. ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి వనం సూర్యనారాయణ, మహిళా రైతులు, పంచాయతీ కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు సిపిఎం పార్టీ సానుభూతిపరులు పాల్గొన్నారు.

రావివలసలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు

పనులు పరిశీలించిన సర్పంచ్ అప్పడు, ఎంపీటీసీ కోట భరత్ కుమార్‌లు

గ్రామపంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణరావు

గరుగుబిల్లి, మార్చి 19, మేజర్ న్యూస్:

మండల పరిధిలోని రావివలస గ్రామపంచాయతీలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నారు. ఈమేరకు గ్రామంలో పంచాయతీ సర్పంచ్ బొత్స అప్పడు ఆధ్వర్యంలో జరుగుతున్న పారిశుధ్యం పనులను ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్) గ్రామపంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణరావులు పరిశీలించారు. ఈమేరకు గ్రామంలోని ఆయా వీధుల్లోని పక్కా కాలువల్లో పూడికలు తొలగించేం దుకు చర్యలు చేపట్టడం జరుగు తుందని గ్రామపంచాయతీ కార్యదర్శి శశి భూషణరావు తెలిపారు. గ్రామ పంచాయతీలో వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు దోమల నివారణకు గ్రామంలోని ప్రధాన వీధితో పాటు ఆయా వీధుల్లోని కాలువల్లో పూడికలు తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. అదే విధంగా గ్రామ పంచాయతీ పరిధిలో పలుచోట్ల ఉన్న పిచ్చిమొక్కలను తొలగిం చేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. కాలువల్లో తొలగించిన పూడికలను ట్రాక్టర్లతో గ్రామం చివరకు తరలించడం జరుగుతుందన్నారు. పూడికలు తొలగించిన అనంతరం కాలువల్లో బ్లీచింగ్ ఫినాయిల్ వేయించనున్నామని పేర్కొన్నారు.

బైండ్ ఓవర్ కేసులు నమోదు

పార్వతీపురం రూరల్ సెప్టెంబర్ 13 (మేజర్ న్యూస్)

పట్టణంలో 40 మందిపై బైండ్ ఓవర్ కేసులు నమోదు చేసి తాసిల్దార్ కోర్టులో హాజరు పరిచినట్లు పట్టణ ఎస్ఐ తెలిపారు. సత్ప్రవర్తనతో వుండేందుకు తాసిల్దార్ శుక్రవారం ఆదేశాలు జారీచేశారు. బైండ్ ఓవర్ ఉత్తర్వులు ఉల్లంఘించి ప్రవర్తిస్తే వారిపై 2 లక్షలు జరిమానా విధిస్తామని, అంతేకాకుండా చట్ట విరుద్ధ పనులు చేసేవారిగా గుర్తిస్తూ తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీరంతా పట్టణ పరిధిలో నాటు సారా అమ్మకాలు చేస్తూ, వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా పాత కేసులలో గొడవలుకు కారకులు మరియు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిగా గుర్తించి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. రాబోయే వినాయక నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అల్లర్లు సృష్టించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వైసీపీలో గౌరవం దక్కకే పార్టీని వీడాను..

కే కోటపాడు సర్పంచ్ : ఎర్రంశెట్టి భవాని

కే కోటపాడు, సెప్టెంబరు 13, (మేజర్ న్యూస్)

దళిత సర్పంచ్ అయిన తనను చిన్నచూపు చూడటం వలన తాను వైయస్సార్ పార్టీని వీడవలసి వచ్చిందని కే. కోటపాడు మేజర్ పంచాయితీ సర్పంచ్ ఎర్రం శెట్టి భవాని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం కే.కోటపాడులో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం గ్రామ సర్పంచిగా దళిత స్త్రీ అయిన తనకు అధికారం చేపట్టే అవకాశం వచ్చినప్పటికీ ప్రస్తుత ఎంపీపీ, వైయస్సార్సీపి నాయకుడు రెడ్డి జగన్మోహన్ దానిని కాలరాసి మమ్మల్ని బలవంతంగా అనారోగ్యంగా ఉందని, మెడికల్ సర్టిఫికేట్ పెట్టించి సర్పంచ్ అధికారాన్ని తన చేతిలోకి తీసుకొని గత మూడున్నర ఏళ్లుగా పరిపాలన కొనసాగించి,మాకు ఇచ్చిన మాటను తప్పి దళిత

యాజమాన్య పద్ధతులు పాటిస్తేనే పంట దిగుబడులు

పూసపాటిరేగ, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

వరి పంటలో యాజమాన్య పద్ధతులను పాటిస్తేనే అధిక దిగుబడులను సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారిని నీలిమ అన్నారు. మండలంలోని రెల్లి వలస వరి పంటలో సాగులో అనుసరించాల్సిన మెలకువలు పై రైతులకు మండల వ్యవసాయ అధికారిని నీలిమ శుక్రవారం అవగాహన కల్పించారు. వరి పంట పండించే సమయంలో ఆకు మడల నుంచి వాటిని పుడిచే పద్ధతి పంట పెరుగుదల ఎరువుల మోతాదు,పురుగు ఉధృతి ఉంటే సంరక్షణకు అనుసరించాల్సిన విధానాలపై రైతులకు వివరించారు. మిత్ర పురుగు, శత్రు పురుగుల వలన కలిగే అనర్థాలపై రైతులకు అవగాహన కల్పించారు. వరి పంటలో మధ్య మధ్యలో మడుల గాలిబాటల వల్ల కలిగే ప్రయోజనాలు కూడా వివరించారు.

జిల్లేడు ద్రావణం ఉండగా పటాస్ దండగ

పాతపట్నం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

పాతపట్నం మండలం బడ్డుమర్రి గ్రామంలో మాస్టర్ ట్రైనర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్.ఎఫ్.ఏ బాబాజీ అడిషనల్ డిపిఎం ధనుంజయ్ రైతులకు సామూహికంగా జిల్లేడు ద్రావణాన్ని తయారు చేయించి వాటి యొక్క ఉపయోగాలని పూర్తిస్థాయిలో రైతులకు వివరించడం జరిగింది. ఈ ద్రావణం తయారీకి కావలసిన సరుకులు 200 లీటర్ల డ్రమ్ము 20 కేజీల జిల్లేడు ఆకులు 10 లీటర్ల ఆవు మాత్రం రెండు కేజీల పేడ తయారీ విధానం ఈ డ్రమ్ములో 170 లీటర్ నీటిని పోసుకొని 20 కేజీల ఆకులను గుండగా చేసుకుని కలుపుకోవాలి అందులో పది లీటర్ల ఆవు మూత్రాన్ని,రెండు కేజీల పెడను కలపాలి ఈ మొత్తాన్ని రోజుకు మూడుసార్లు కర్ర సహాయంతో కలుపుకోవాలి మూడు రోజులకు జిల్లేడు ద్రావణం తయారవుతుంది తయారైన ద్రావణాన్ని ఏడు రోజుల లోపల ఉపయోగించుకోవాలి ఈ ద్రావణం యొక్క ఉపయోగం ఏమిటి అంటే మొక్కకు కావలసిన అతి ముఖ్యమైన పోషకం పటాస్ ని అందిస్తుంది రసం పీల్చే పురుగును నివారిస్తుంది, పంటకు కావలసిన అనేక పోషకాలను అందిస్తుందని వివరించారు.అందులో భాగంగానే రైతులతో మీటింగ్ ఏర్పాటు చేసి రాబోవు కాలంలో ప్రతి ఒక రైతు సోదరులు కూడా ప్రకృతి వ్యవసాయం వైపు మల్లాలి ,ఎందుకు అంటే మన తరువాత తరానికి మనం ఇచ్చే ఆస్తి, ఆరోగ్యవంతమైన నేల వాతావరణం, ప్రకృతి కి మనం ఎన్ని కోట్లు సంపాదించిన ఆరోగ్యం స్థిరంగా లేకపోతే ఆ జీవితానికి అర్థమే లేదు అని వివరించడం జరిగింది. ఈరోజు ఏ ఇంట్లో చూసినా షుగర్ బిపి అల్సర్ పచ్చకామర్లు క్యాన్సర్ వాటిని మనం అధిగమించాలి అంటే రసాయనాలని పారద్రోలి ప్రకృతి వ్యవసాయం వైపు మల్లాలి అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఎంటిఎల్ రాజు, గ్రామ పెద్దలు నరేష్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు హాజరు కావడం జరిగింది.

అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పది

: ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి

నరసన్నపేట, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:

వరసిద్ధి వినాయక నవరాత్రుల మహోత్సవాలు సందర్భంగా నరసన్నపేట పట్టణంలో జగన్నాధపురం, శివనగర్ కాలనీ వీధుల్లో కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలను స్వీకరించి అనంతరం స్వయంగా భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించిన ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో కల్లా అన్నదానం గొప్పదని, భగవంతుని తీర్థప్రసాదాలు భక్తులందరూ స్వీకరించి ఆయురారోగ్యాలు పొందాలని, భగవంతుని ఆశీస్సులు ప్రజలందరికీ అందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కింజరాపు రామారావు,పీస కృష్ణ,కోట అప్పలస్వామి ,కేలం చిరంజీవి,చలపాక మల్లి,బోయిన నరసింహమూర్తి,గొలివి రామారావు, చింతు రమణ,వరద రాజులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ఆమదాలవలస రూరల్, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:

గర్భిణీలు పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ పిఓ అనూరాధ అన్నారు. ఆమదాలవలస మండలంలో శ్రీనివాసాచార్యుల పేట అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మహోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టిక ఆహారాన్ని స్వీకరిస్తూ, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బాల సంజీవిని ఆహార పదార్థాల ప్రాధాన్యతను వివరించారు. 7వ నెల నుండి పిల్లలకు బాలామృతం తినిపించడం వలన బిడ్డకు ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో తెలిపారు. పౌష్టికాహార లోపం తలెత్తకుండా సంపూర్ణ పోషకాలతో కూడిన 15 పదార్థాలను అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలు రకాల పౌష్టికాహార పదార్థాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి భాయి, సచివాలయం మహిళా పోలీసు గాయత్రీ, అంగన్వాడి సిబ్బంది కొనపల కుమారి, పూజారి ఉమ, అమ్మాజీ, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలు నియంత్రణకు అధికారులు సభ్యులు దృష్టి సారించాలి

తెర్లాం మండల సర్వసభ్య సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసరావు వెల్లడి

తెర్లాం, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:

గ్రామాల్లో అత్యధికంగా విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అందుకు వాటిని నియంత్రించేందుకు అధికారులు సభ్యులు దృష్టి సారించాలని జిల్లా పరిషత్ చైర్మన్ మధ్య శ్రీనివాసరావు (చిన్న శ్రీను)వెల్లడించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ ఎం ఉమాలక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో అత్యధికంగా విద్యుత్ సమస్యలు ఏర్పడ్డాయని కొంతమంది ప్రాణాలు కూడా కోల్పోయారని ఆయన తమ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు విద్యుత్ అధికారులు గ్రామాల్లో ఉన్న పలు రకాల విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రాణాంతక ప్రమాదాలు సంభవించకుండా తక్షణమే వాటి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ అభివద్ధికి దృష్టి సారించిందని ప్రభుత్వానికి అనుకూలంగా గ్రామములో వివిధ సమస్యలపై గ్రామ సభలో ప్రతిపాదించిన ప్రతిపాదనలను తక్షణమే మండలం నుంచి జిల్లా పరిషత్ కు ప్రతిపాదన చేయాలని ఆయన సూచించారు. గ్రామాల్లో సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఇటీవల గ్రామ సభలో ఏ ఏ పనులు ప్రతిపాదించారు అవి తూచా తప్పకుండా ప్రతిపాదించాలని ఆయన సభ్యులను కోరారు.. గ్రామ అభివృద్ధికి పార్టీలతో సంబంధం లేదని ఏ ప్రభుత్వమైనా ఆ ప్రభుత్వానికి సానుకూలంగా ప్రతి ఒక్కరూ స్పందించి సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీపీ ఎం ఉమాలక్ష్మి సభను నడిపించారు ముందుగా వ్యవసాయ శాఖతో సమీక్ష నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కే సునీల్ కుమార్ వ్యవసాయ క్షేత్రస్థాయిలో జరిగిన అభివృద్ధి పైన పలు నివేదికలను చదివి వినిపించారు. అలాగే ఇరిగేషన్ అధికారి హరిబాబు నివేదిక చదువుతూ ఇటీవల తుఫానుకు నందిగాం ఆమిటి గ్రామాల లక్ష్మీ నాయుడు చెరువు తామరవానీ చెరువు వాటి బాగుకోసం ప్రతిపాదనలు తయారు చేసే సిద్ధం చేశామని జిల్లా పరిషత్ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు.. అలాగే పెరుమాలి గ్రామానికి తాగునీటికి ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా తక్షణమే అక్కడ ప్రజలకు తాగునీరు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని గ్రామీణ నీటపారుదల శాఖ అధికారులను చైర్మన్ ఆదేశించారు. అందుకు సమాధానంగా సంబంధిత డి ఈ సంక్షిప్తంగా వివరణ ఇచ్చారు. అనంతరం అన్ని శాఖలకు చెందిన అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు .ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మండల ప్రత్యేక అధికారి వీటి రామారావు ఎంపీపీ ఎం ఉమాలక్ష్మి జడ్పిటిసి గర్బాపులూర్తు వైస్ ఎంపీపీలు చైతన్ సత్యనారాయణ పెనుమత్స రమాదేవి ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఎంఈఓ 2 ఆర్ పాపారావు స్థానిక ఎస్సై సాగర్ బాబు బాడంగి ఐసిడిఎస్ సి డి పి ఓ కే రాజ్యలక్ష్మి కొన్ని శాఖలకు చెందిన అధికారులు అనధికారులు ఎంపిటిసి సభ్యులు సర్పంచులు కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు వీరేష్ దేవ్ 5 లక్షల విరాళం

మంత్రి లోకేష్‌నకు చెక్ అందజేత

పార్వతీపురం, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపం నియోజకవర్గం ముఖ్య నాయకులు వైరిచర్ల వీరేష్ దేవ్ తన ఉదారతను మరోమారు చాటుకున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు విజయవాడ ప్రాంతం అల్లకోల్లలమైన పరిస్థితి బాటికలకు విధితమే. దాదాపు పది రోజులు పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇతర మంత్రులు పార్టీ పెద్దలు అధికారులు అందరూ సమిష్టి కృషితో సీఎం పిలుపుమేరకు రాత్రి పగలు తేడా లేకుండా అహర్నిశలు కష్టపడి యంత్రాంగం సేవలందించిన విషయాన్ని మరువలేనిది. ఈ నేపథ్యంలో వరద బాధితులకు అందరం అండగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపునిచ్చిన నేపథ్యంలో పలువురు ఉదార శీలురు తన అపర్ణ హస్తాన్ని అందిస్తూ ముందుకు కదులుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో భాగంగా రాష్ట్ర కార్యదర్శి వైరు చర్ల వీరేష్ దేవ్ ఐదు లక్షల రూపాయల నగదు సంబంధిత చెక్ రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి లోకేష్‌లకు గురువారం అందజేశారు.లోకేష్ స్పందిస్తూ మరిన్ని సేవా కార్యక్రమాల్లో భాగస్వామి అవుతూపోవాలని ప్రోత్సహించారు.

కాలువ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి రూరల్, సెప్టెంబర్13, మేజర్‌న్యూస్:

వెంగళ రాయ సాగర్ కాలువ నుంచి పంటలకు సాగునీరు రావడంలేదని గౌరవ ఎమ్మెల్యే కి రైతులు చెప్పడం జరిగినది. ఈ మేరకు ఎమ్మెల్యే బేబీ నాయన శుక్రవారం కాలువ వద్దకు వచ్చి అక్కడ పరిస్థితి అంతా చూశారు. వెంటనే తన సొంత నిధులతో 200 కెపాసిటీ జెసిబి మిషను తెప్పించి కాలువ పనులు వేగవంతంగా చేయాలని రైతులకు ఇక్కడ ఇబ్బంది కలగ కూడదని ఆదేశించారు.

నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు

ఆమదాలవలస రూరల్, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:

ఆమదాలవలస మండలంలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాకు ఎక్కడ అంతరాయం కలగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమదాలవలస రూరల్ సెక్షన్ ఎలక్ట్రికల్ ఏఈ బి.రవికుమార్ తెలిపారు. గాజులకొల్లివలస సబ్ స్టేషన్ పరిధిలో 33/11కేవీ విద్యుత్ తీగల పరిధిలో శుక్రవారం జరుగుతున్న ట్రీ కటింగ్ పనులను పరిశీలించారు. వర్షాకాలంలో గ్రామాలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేసే చర్యల్లో భాగంగా విద్యుత్తు లైనులకు అడ్డంగా ఉన్న చెట్లును తొలగించడం జరుగుతుందన్నారు. విద్యుత్ సరఫరా లో ఎక్కడైనా అవాంతరాలు, ఇబ్బందులు ఎదురైతే వెంటనే గ్రామస్థాయి విద్యుత్ సిబ్బందికి సమాచారం అందజేయాలని సూచించారు. వర్షాకాలంలో విద్యుత్ వస్తువులను తాకరాదని వినియోగదారులకు సూచించారు. విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ పరిశీలనలో లైన్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు, లైన్ మాన్ రామస్వామి, ఇతర ఎనర్జీ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే

నరసన్నపేట, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్ :

నరసన్నపేట పెద్ద పేట వీధిలోని రవీంద్రభారతి పాఠశాలలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు నిర్వహించారు.సుమారుగా 150 మంది తాతయ్య, అమ్మమ్మ,నానమ్మలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పిల్లవాడిని ఎవరు ఎక్కువగా ముద్దుగా చూసుకుంటారు అని అడిగినప్పుడల్లా, చాలా మంది తాతయ్య అనే సమాధానం చెబుతారు. తాతామామ్మలను మనవడు, మనుమరాలు ఎక్కువగా అభిమానిస్తారు ప్రేమిస్తారు వాళ్ల నుంచి నీతి, నిజాయితీ ప్రేమ అనురాగాలు నేర్చుకుంటారు. పిల్లలపై వీరికి మమకారం కూడా ఎక్కువగా ఉంటుంది. వాళ్ళు చేసిన తప్పులను సరిదిద్దుతూ వుంటారు.వారు ఏ కుటుంబ వ్యవస్థకైనా మద్దతు ఇస్తారు.తాతలు మా కథకులు, వ్యక్తిగత గేమ్ సెంటర్, ఇష్టమైన కుక్, మర్యాదపూర్వక ఉపాధ్యాయులు, బేషరతు ప్రేమ సమూహం. వారికి అనేక పాత్రలు ఉంటాయి. మనవాళ్ళకి వాళ్ళే హీరోలు, వారి కష్టాలు గురించిన కథలు జీవితాంతం యువ మనస్సులకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయి.అవసరం వచ్చినప్పుడల్లా మనవాళ్లను రక్షించేందుకు వస్తుంటారు. కలలు మరియు ఊహలను అభివృద్ధి చేయడంలో తాతామామ్మలు సహాయం చేస్తారు. అవి మన ఆత్మ శక్తిని పెంపొందిస్తాయి మానసిక ఎదుగుదలను ప్రోత్సహిస్తాయి, అదే సమయంలో మనకు స్వీయ-విలువ భావాన్ని, వ్యక్తిత్వాన్ని అందిస్తాయి. వారు లీడర్లు మరియు ప్రేరేపకులు చిన్నారులకు భావోద్వేగ మరియు సామాజిక భద్రతా అవసరాలకు మద్దతివ్వడం వలన వారు పోషకులుగా ఉంటారు. పెరుగుతున్న విడాకుల రేటు, టీనేజ్ హింస, చిన్న వయస్సులో అవాంఛిత సంస్కృతికి అతిగా బహిర్గతం , తల్లిదండ్రుల డిమాండు, ఇతర సామాజిక సమస్యలతో, విలువలు ఇవ్వడంలో తాతామామ్మల పాత్ర చాలా ముఖ్యమైనది. ఇలాంటి పెద్దల ఆశీస్సు లు ఆదర్శాలతో విద్యార్థులు ఉత్తమ భవిష్యత్తుకు మార్గదర్శు లుగా నిలుస్తారని రవీంద్ర భారతీయ ప్రిన్సిపల్ ధర్మాన వాసుదేవరావు అన్నారు.ఈ కార్యక్రమములో వారి వయసును మరచి చిన్నారు లతో గ్రాండ్పేరెంట్స్ చేసిన నృత్యాలు, ఆటపాటలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమ ములో పాఠశాల ప్రిన్సిపాల్ ధర్మానవాసు దేవరావు, చిన్నారులు ,గ్రాండ్‌పేరెంట్స్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజభాష హిందీ అందరూ నేర్వాలి

- వివేకానంద యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో హిందీ దినోత్సవం

నరసన్నపేట, సెప్టెంబర్13, మేజర్‌న్యూస్:

హిందీ భాష గొప్పదని భాష పాచుర్యాన్ని ప్రతి విద్యార్థికి వివరించవలసిన అవసరం ఉందని స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల (బోర్డు) ప్రధానోపాధ్యాయులు ఎస్.శ్రీనివాసరావు అన్నారు స్థానిక బోర్డు స్కూల్లో శ్రీకాకుళం నెహ్రూ యువ కేంద్ర ప్రోత్సాహంతో మూలపేట వివేకానంద యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో హిందీ బాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హిందీ భాష విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ బాషోపాధ్యాయులు కృష్ణారావు మాట్లాడుతూ మాతృభాషతో పాటు హిందూ కూడా నేర్చుకొని అవసరంఉందని, రాజభాష అని హిందీ వస్తే ప్రపంచంలో ఏ ప్రాంతమైన సందర్శించే అవకాశం ఉంటుందని మన మాతృభాషతో పాటు హిందీ ని కూడా విద్యార్థులు అభిమానించి నేర్చుకోవాలని అన్నారు.హిందీ దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి నెహ్రూ యువ కేంద్ర సహాయపతులు గుండు వెంకటరమణ,ఉమామహేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండల స్థాయి బాలిక

సీతంపేట, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:

స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల స్థాయి బాలికల క్రీడలుశుక్రవారం అట్టహాసంగా ప్రారంభించబడ్డాయి, సీతంపేట మండలం సంబంధించిన అన్ని బాలికల ఉన్నత పాఠశాలలో నుండి సుమారు 300 మంది బాలికలు పాల్గొని ఉన్నారు,ఈ క్రీడలో క్రీడల పర్యవేక్షణ అధికారి ఎన్ జాకోబ్ దయానంద్ ఆధ్వర్యంలో జరిగినవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారు చందర్రావు గారు క్రీడాకారులు ఉద్దేశించి మాట్లాడారు ఈ క్రీడలలో వ్యాయామ ఉపాధ్యాయులు వెంకట్రావు దొనబాయి, రమణ మూర్తి మల్లి, భాస్కర్ రావు సీతంపేట, కామేశ్వరి వెన్నెల వలస, కళ్యాణం శేఖర్ పెద్దపొల్ల, రవి ఏపీ, మొదలగు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు, మరియు బాలురు మండల క్రీడలో 17.9.2024 న జరుగునని జాకబ్ తెలిపారు.

బాలికను ఢీ కొట్టి పరారైన వాహనాన్ని గుర్తించిన పోలీసులు

5 టీములుగా ఏర్పడి సెర్చ్ ఆపరేషన్- 24 గంటలలోపు వాహనం గుర్తింపు- సెర్చ్ ఆపరేషన్ బృందాలను అభినందించిన ఎస్పీ

రావికమతం, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్:

బుచ్చయ్యపేట మండలం కోమల్లపూడి వద్ద బాలికను ఢీ కొట్టి పరారైన వాహనాన్ని 24 గంటల్లోగా పోలీసులు గుర్తించారు. ఈనెల 11 బుధవారం సాయంత్రం కొమల్లపూడి వద్ద గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టిన ప్రమాదంలో ఈ గ్రామానికి చెందిన గొన్నా షర్మిల 6 మృతి చెందిన విషయం తెలిసిందే. బాధితుల ఫిర్యాదు మేరకు బుచ్చయ్యపేట స్టేషన్లో కేసు నమోదు అయింది. బాలిక మృతికి కారణమైన వాహనాన్ని కనుగొనుటకు కొత్తకోట సీఐ కోటేశ్వరరావు రంగంలోకి దిగారు. రోలుగుంట, రావికమతం, బుచ్చయ్య పేట , కొత్తకోట, ఎస్సై లతో నాలుగు టీములు అనకాపల్లి ఎస్పీ ఆఫీసు నుంచి మరొక టెక్నికల్ టీం ను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేశారు. ఈ ఐదు టీములు బుధవారం రాత్రి నుంచి నిద్రాహారాలు మాని గురువారం సాయంత్రానికి ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించగలిగారు. కొమ్మలపూడి వద్ద బాలికను ఢీ కొట్టిన వాహనం చినపాచిల నుంచి మాడుగుల మండలం వమ్మలి, ఘాట్ రోడ్డు మీదుగా పాడేరు చేరుకుంది. అక్కడి నుంచి లోతుగెడ్డ నుంచి గొలుగొండ మండలం గుండుపాల స్వగ్రామం గ్రామానికి చేరుకొని సరుగుడు తోటల మధ్యలో వాహనాన్ని నిందితుడు నిలిపివేశాడు. ప్రమాద సమయంలో ప్రత్యక్ష సాక్షులు చెప్పిన వాహనం రంగు ఆధారంగా పోలీసులు నిర్వహించిన దర్యాప్తులో కోమల్లపూడి నుంచి గుండు పాల చేరుకునే వరకు 32 సిసి కెమెరాలలో బాలికను ఢీకొట్టిన వాహనం రికార్డ్ అయింది. ఈ క్లూ ఆధారంగా వాహనానికి చెందిన గుండుపాలకు చెందిన డ్రైవర్ మర్రా రెడ్డిమయ్య 32 అదుపులోకి తీసుకున్నామని సిఐ తెలిపారు.. బాలికను ఢీకొట్టిన తరువాత ప్రథమ చికిత్స కు ప్రయత్నించానని భయంతో పరారయ్యానని నిందితుడు రెడ్డిమయ్య అంగీకరించడని సీఐ కోటేశ్వరావు తెలిపారు. కేసును 24 గంటల్లోగా చేదించినందుకు అనకాపల్లి ఎస్పీ ఎం. దీపిక ఆపరేషన్ లో పాల్గొన్న సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారని సిఐ చెప్పారు.

మోనింగి వారి వీధిలో అన్నదానం

ఆమదాలవలస, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:

ఆమదాల వలస పట్టణంలో మోనింగి వారి వీధిలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగాడి సెవెన్ యూత్ ఆధ్వర్యంలో భవిత స్కూల్ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 3000 మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. ప్రతి ఏడాది ఎంతో ఘనంగా నిర్వహించే ఈ ఉత్సవాలు ఈ ఏడాది కూడా కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే అన్నదాన కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించడంతో భక్తులు పాల్గొన్నారు. వినాయక చవితి ఉత్సవాలు శనివారంతో ముగియడంతో నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

సోమవారం గ్రీవెన్స్ రద్దు

పార్వతీపురం, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:

మిలాద్ ఉన్ నబి సందర్భంగా గ్రీవెన్స్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక)ను సోమవారం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సెప్టెంబర్ 16వ తేదీన మిలాద్ ఉన్ నబి సందర్భంగా ప్రభుత్వం వారు సెలవు దినముగా ప్రకటించినందున సోమవారం జరుగు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించబడదని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి వ్యయ ప్రయాసలకు గురి అవుతూ పార్వతీపురం వరకు రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎయిర్ పోర్ట్ నిర్మాణం నెల్లిమర్ల నియోజకవర్గంకు ఓ వరం

అన్ని రంగాల్లో అభివృద్ధికి చర్యలు- ఎమ్మెల్యే లోకం మాధవి వెల్లడి

పూసపాటిరేగ, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:

భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం నెల్లిమర్ల నియోజకవర్గానికి ఓ వరం లాంటిదని ఎమ్మెల్యే లోకం మాధవ అన్నారు. మండలంలోని కోనాడ శుద్ధ జలాల ప్లాంట్ పాడవగా సి ఎస్ ఆర్ నిధుల కింద మరమ్మత్తులు నిమిత్తం స్థానిక నిత్య సాయి తారు పరిశ్రమ నిర్వాహకులు నిధులు మంజూరు చేయడంతో మరలా తాజాగా శుద్ధ జలాల ప్లాంట్ ను ఎమ్మెల్యే లోకం మాధవి లాంఛనంగా శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లోకం మాధవి మాట్లాడుతూ అంతర్జాతీయ విమానాశ్రయం భోగాపురంలో నిర్మాణం కావడం నెల్లిమర్ల నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు.ఈ ఎయిర్ పోర్టు నిర్మాణం పూర్తయితే పూర్తిస్థాయిలో వ్యాపారాలు అభివృద్ధి చెందడంతో పాటు యువతకు ఉపాధి మార్గాలు లభిస్తాయి అన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అంతేకాకుండా వ్యవసాయంతో పాటు కూరగాయలను కూడా అధికంగా సాగు చేస్తున్నందున నియోజకవర్గంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. తీర ప్రాంత గ్రామాలను అనుసంధానించే విధంగా బీచ్ కారిడార్, కోనాడ నుంచి భోగాపురం మండలంలో ఉన్న చోడిపల్లి పేట గ్రామాలకు వంతెన నిర్మాణానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. అలాగే మత్స్యకారుల కోసం జట్టి నిర్మాణాన్ని కూడా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కోనాడ చారిత్రక ప్రాంతం కావడంతో పురాతన దేవాలయాల సముదాయం కూడా ఉండడంతో చారిత్రాత్మకంగా, పర్యాటకంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఇప్పటికే ప్రభుత్వం నుంచి దేవాలయాల పునర్నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు అయిన విషయాన్ని గుర్తు. నియోజకవర్గంలోని అత్యధిక తీర ప్రాంత గ్రామాలు ఫ్లోరైడ్ సమస్య అధికంగా ఉందని,ప్రతి గ్రామానికి స్వచ్ఛ జలాలు ప్రజలకు అందే విధంగా వారి ఆరోగ్యాలను మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కోనాడలో ఉన్న నిత్య సాయి తారు పరిశ్రమ వలన కలిగే అనర్థాలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా పరిశ్రమలకు తాను వ్యతిరేకం కాదని, పరిశ్రమ నుంచి కాలుష్యం రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై పరిశ్రమ యాజమాన్యంతో చర్చించనున్నట్లు ఈ సందర్భంగా స్థానికులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గోవింద,ఎంపీడీవో రాధిక, సర్పంచ్ శంక బత్తుల సత్తిబాబు,, జనసేన మండల కన్వీనర్ జలపారి శివ, కోనాడ సర్పంచ్ ప్రతినిధి బొడ్డు ఎల్లాజీ, మాజీ సర్పంచ్ దొంగ భూలోక, జనసేన నాయకులు,మహంతి శివ, జమదాగ్ని,సురేష్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి మరణం కష్టజీవులకు తీవ్రమైన లోటు

: సిపిఎం నాయకులు

బొబ్బిలి, సెప్టెంబర్13, మేజర్‌న్యూస్:

భారత కమ్యూనిస్ట్ పార్టీ ముద్దుబిడ్డ సీతారం ఏచూరి మరణం కష్టజీవుల కు తీ